క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ కుటుంబాలు



వైఎస్సార్ సీపీలోకి చేరిన కొత్తపాలెం టీడీపీ కుటుంబాలు

చినగంజాం: మండలంలోని కొత్తపాలెం గ్రామానికి టీడీపీ కుటుంబాలు గురువారం వైఎస్సార్ సీపీలోకి చేరాయి. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో సుమారు 10 కుటుంబాలు పార్టీలో చేరాయి. వారికి అభ్యర్థి బాలాజీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు బీజేపీ పార్టీకి చెందిన నాయకురాలు శ్రీవల్లి పార్టీలోకి చేరడంతో ఆమెకు కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఎం హేమంత్ కుమార్‌రెడ్డి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

11తో ప్రచారానికి ఫుల్‌స్టాప్

చీరాల టౌన్: సార్వత్రిక ఎన్నికల పోరు తుది దశకు చేరుకుంటుంది. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచే అభ్యర్థుల ఎన్నికల ప్రచారాలు శనివారం సాయంత్రం 5 గంటలకు ముగింపు పడుతుందని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో ఐసూర్యనారాయణరెడ్డి గురువారం తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచార హోరును శనివారం సాయంత్రం 5 గంటలకు ముగించాలన్నారు. ఆదివారం పోలింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేస్తున్నామని ఆర్వో తెలిపారు.

మజ్జిగ పంపిణీ ప్రారంభం



పర్చూరులో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రోటరీ సభ్యులు

పర్చూరు (చినగంజాం): పర్చూరు బొమ్మల సెంటర్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. గురువారం పర్చూరు రోటరీ క్లబ్ దాని అనుబంధ సంస్థ సపోర్ట్ సంయుక్తంగా చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 6 గంటలు వరకు 40 రోజులు పాటు మజ్జిగ పంపిణీ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ సభ్యులు కొల్లా శివరామకృష్ణ, ప్రసాద్, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, రోటరీ సభ్యులు గడ్డపాటి శ్రీనివాసరావు, పాటోలు వెంకన్న, కోమటి ఆంజనేయులు, కోట శ్రీనివాసరావు,తోకల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బల్లికురవ ఎస్సైగా రవిశంకరరెడ్డి



బల్లికురవ: బల్లికురవ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా రవిశంకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న నాగశివారెడ్డి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ఎస్పీ వకుల్ జిందాల్ సస్పెన్షన్ వేటు విధించిన విషయం విదితమే. బాపట్ల రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న రవిశంకర్ రెడ్డిని ఇక్కడకు బదిలీ చేశారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేందుకు శాంతి, భద్రతల పరిరక్షణకు రాజకీయ పార్టీలు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

270 మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: మండల కేంద్రమైన మార్టూరులో గురువారం రాత్రి పర్చూరు ఎస్ఈబీ, బాపట్ల డీటీఎస్ స్క్వాడ్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో ఆంధ్ర, తెలంగాణా మధ్యన 270 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఈబీ ఎస్ఐ శ్రీనివాసరావు వివరాల మేరకు.. స్థానిక గొట్టిపాటి హనుమంతరావు కాలనీలో అక్రమంగా మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నారనే ముందస్తు సమాచారంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా కాలనీకి చెందిన సుభాని అనే వ్యక్తి ఇంటిని గత మూడు నెలలుగా అద్దెకు తీసుకున్న మార్టూరుకు చెందిన అన్నం రాజు ఈశ్వరసాయికుమార్, ఆ ఇంటి బాత్ రూమ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 270 మద్యం బాటిళ్లను వీఆర్ఓ సాయిప్రసన్న సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో తెలంగాణా రాష్ట్రానికి చెందినవి 38, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 232 మద్యం బాటిళ్లు ఉన్నట్లు వాటి విలువ సుమారు రూ.50 వేల ఉంటుందని ఎస్ఐ తెలిపారు. నిందితుడు ఈశ్వర సాయి కుమార్ పరారీ కావడంతో బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఈబీ సీఐ ఎం భుజంగరావు, బాపట్ల డీటీఎస్ స్క్వాడ్ ఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమపాలన అందించే జగనన్నకే ఓటు



మున్నంగివారిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న, బాలాజీ సోదరి యడం లక్ష్మి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు
- జోరుగా ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ, కుటుంబ సభ్యులు

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని. శాసన సభ్యుడిగా తనను గెలిపించాలని పర్చూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. నియోజకవర్గంలోని పర్చూరు మండలం మున్నంగి వారిపాలెం, పోతుకట్ల, కొమర్నేనివారిపాలెం, రమణాయపాలెం, భూషాయపాలెం గ్రామాల్లో అయన గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పాలన అందించిన జగన్ మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుచున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే ఆయననే గెలిపించుకోవాలని అన్నారు. పర్చూరు నియోజక అభివృద్ధికి తనను శాసన సభ్యునిగా గెలిపించాలని, బాపట్ల పార్లమెంట్‌కు నందిగం సురేష్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

➤ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించే మన జగనన్నకే మన ఓటు వేసి ఆయన నిలబెట్టిన ప్రతి అభ్యర్థి విజయానికి మనందరం కృషి చేయాల్సి ఉందని వైఎస్సార్ సీపీ పర్చూరు అభ్యర్థి యడం బాలాజీ సతీమణి యడం హరిత అన్నారు. గురువారం సాయంత్రం నుంచి ఆమె మండలంలోని తిమిడెదపాడు, ఆదిపూడి, యర్రంవారిపాలెం గ్రామాల్లో పర్యటించారు. అన్ని వీధుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ అవసరమైన సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, వారి అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. మళ్ళీ ఆయన ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ఇళ్ళల్లో ఆనందం వుంటుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, నాదెండ్ల నాగరాజు, దేవగిరి వెంకటేశ్వరరెడ్డి, కారుమూడి సుబ్బారెడ్డి, చల్లా సుబ్బారెడ్డి, యర్రం లక్ష్మారెడ్డి, ఈవూరి మాధవి, శ్రీనివాసరెడ్డి, భవనం పద్మావతి, వెంకటేశ్వరరెడ్డి, బోడావుల శ్రీనివాసరావు, కే రామకృష్ణ, దండా వాసుబాబు, బడుగు కృపారావు, కుటుంబరావు, అడుసుమల్లి సురేంద్ర, పిచ్చియ్య, శిఖా శేషారావు, స్వర్ణ బాలకోటి, సాతర్ల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణమూర్తి, యర్రంశెట్టి రాంబాబు, యర్రం బ్రహ్మారెడ్డి, మానికొండ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, గుదిబండి అంజిరెడ్డి, గుదిబండి నాగిరెడ్డి, పై మూడు గ్రామాలకు చెందిన కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

➤ యడం బాలాజీకి ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని అభ్యర్థి యడం బాలాజీ సోదరి యడం లక్ష్మి ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని చినగంజాం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆమె స్థానిక వాసవీ కన్యక పరమేశ్వరి మందిరం నందు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలోని శివాలయం వీధి, మెయిన్ రోడ్, ఇస్లాం పేట, మాయాబజార్, మార్కెట్ సెంటర్ ప్రాంతాల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆమంచి వెంకట సుబ్బారావు, నల్లమోపు పద్మప్రియ సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్, నూనె వెంకటేశ్వర్లు, ఏ శ్రీనివాసరెడ్డి, ఎన్ చంద్రశేఖర్, స్టాలిన్, దానియేలు, సైదా, పీ రామయ్య, గోపి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



మార్టూరులో అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ , ఎమ్మెల్సీ మాధవరావు

➤ ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై మీ ఓట్లు వేయాలని కారంచేడు వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు పిలుపునిచ్చారు.సాయంత్రం మండల కేంద్రమైన కారంచేడు ముస్లీంబజారు, పాత మాలపల్లి, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, తేళ్ల చింపిరమ్మ, దగ్గుబాటి రామన్న, నంగలం పిచ్చియ్య, నక్కల గోపి, సతీష్, కోడూరి అంజి, గువ్వల నారాయణ, ముతకన రాజేష్, గొట్టిపాటి పున్నయ్య, పాదర్తి వెంకటరత్నం, షేక్ మీరయ్య, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

➤ పర్చూరు మండలంలోని చెరుకూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పేరం సుబ్బారావు, వైస్ ఎంపీపీ పాలేరు వీరయ్య ఆధ్వర్యంలో ప్రతి గడపకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని, బాపట్ల పార్లమెంట్‌కు నందిగం సురేష్‌ను గెలిపించాలని వారు కోరారు. బ్యాలెట్ బాక్స్‌లో 3వ నెంబరులోని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.

➤ మార్టూరులో యడం బాలాజీకి గజమాలతో సత్కారం నిర్వహించారు. కార్యకరమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుజ్ఞానమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు. యద్దనపూడిలో మాజీ సొసైటీ అధ్యక్షుడు పీ రామకోటిరెడ్డి, పీ అయూబ్ ఖాన్, బొందు ఆనంద్, యన్నం శ్రీను, దేవగిరి సుబ్బారెడ్డిలు ఎన్నికల ప్రచారం చేశారు.



చెరుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



తిమిడెదపాడు ఎస్సీ కాలనీలో ర్యాలీగా వెళ్తున్న బాలాజీ సతీమణి యడం హరిత



కారంచేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ, మాజీ వైస్ ఎంపీపీలు



పూనూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు

చీరాల అర్బన్: సార్వత్రిక ఎన్నికలలో దూర ప్రాంతాల్లో ఉన్న వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బస్సులను నడిపినట్లు చీరాల డిపో మేనేజర్ జె.శ్యామల గురువారం తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వారిని తీసుకువచ్చేందుకు గురువారం రాత్రి నుంచి మంగళవారం వరకు రోజువారీ నడిచే ఐదు సర్వీసులతో పాటు రెండు ప్రత్యేక బస్సులను హైదరాబాద్ నుంచి చీరాలకు నడుపుతున్నట్లు తెలిపారు. అలానే ఎన్నికలు పూర్తయిన తర్వాత తిరిగి చీరాల నుంచి హైదరాబాద్‌కు బస్సులు నడుపుతామన్నారు. బస్సులను ప్రయాణికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలానే ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సామగ్రిని, ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు ఆర్టీసీ చీరాల డిపో నుంచి 25 బస్సులను కేటాయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

చీరాల అర్బన్: అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైన ఘటన గురువారం మండలంలోని వాడరేవు గ్రామంలో చోటుచేసుకుంది. వాడరేవు గ్రామంలో కె.జగ్గారావుకు చెందిన పూరిల్లు గురువారం విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మంటలు పూరింటికి అంటుకోవడంతో పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈప్రమాదంలో లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించండి



పర్చూరు (చినగంజాం): మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అతనితో జత కట్టిన కూటమి అభ్యర్థులను డిపాజిట్లు సైతం గల్లంతయ్యేలా ఓడించాలని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబుల్లా పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను కోర్టుకు వెళ్లి మరీ ఆపించిన చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతడు చేసిన దుర్మార్గపు చర్య వలన విద్యార్థులు, రైతులు, సామాన్య మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అందుకే ప్రజలందరూ కూటమి అభ్యర్థులను ఓడించి సంక్షేమానికి పెద్ద పీట వేసిన సీఎం జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

వ్యాపారులను అన్ని విధాల ఆదుకుంటాం..



బులియన్ మర్చంట్స్ వ్యాపారులతో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

- జ్యూయలరీ మర్చంట్స్ ఆత్మీయ సమావేశంలో అసెంబ్లీ అభ్యర్థి కరణం

చీరాల: గడిచిన ఐదేళ్లలో చీరాల్లో జరిగిన అభివృద్ది పనులను చూశారు.. నియోజకవర్గంలోని అన్నీ రకాల వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేలా అండగా నిలిచామని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఎస్‌వీఎస్ అండ్ ఎస్‌జేఆర్ కళ్యాణ మండపంలో ది చీరాల బులియన్ జ్యూయలరీ మర్చంట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తనతండ్రి ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హయాంలో వ్యాపారులు స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునేలా సహకారం అందించామన్నారు. వ్యాపారస్తులకు అన్ని విధాలుగా అండగా ఉన్న తమకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతిచ్చి ఎమ్మెల్యేగా తనను గెలిపించి సీఎంగా జగనన్నను గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. చీరాలలో వ్యాపారస్తులకు అండగా ఉన్నతమకు అందరు మద్దతిచ్చి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. వ్యాపారస్తులు నాడు,నేడు పరిశీలన చేసుకోవాలని అందరితో సత్సంబంధాలు ఉన్న బులియన్ జ్యూయలరీ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు, వ్యాపారస్తులు తమ సహకారం అందిచాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర, అసోసియేషన్ ప్రతినిధులు తులాబందు సురేష్, బాలకృష్ణ, బి.స్వామి, ఆంజనేయులు, వెంకటస్వామి, షణ్ముక శ్రీనివాస్, ఆనంద్, రాజేష్, మల్లికార్జునరావు, బద్రీనాథ్, లీలాధర్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా ఉండాలి



నూజిళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆదిలక్ష్మి



కొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న రాజ్యలక్ష్మి



ఇంటింటా సంక్షేమ పథకాలు వివరిస్తున్న సుష్మ

- హనిమిరెడ్డి కుటుంబ సభ్యుల ఎన్నికల ప్రచారం

జే.పంగులూరు/సంతమాగులూరు (అద్దంకి రూరల్)/బల్లికురవ: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో లబ్ధి చేకూరి ఆర్థికంగా బలపడిన ప్రతి ఒక్కరూ జగనన్నకు అండగా అండగా ఉండగా ఉంటూ అద్దంకి ఎమ్మెల్యేగా అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలింపించాలని హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి కోరారు. మండల పరిధిలోని నూజిపల్లి గ్రామంలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

➤ బల్లికురవ మండలంలో కొత్తూరు గ్రామంలో అసెంబ్లీ అభ్యర్థి హనిమిరెడ్డి సోదరి రాజ్యలక్ష్మి ప్రతి ఇంటికి తిరిగి హనిమిరెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ హెచ్ అశ్వనీ కిషోర్, ఎంపీటీసీ అంజమ్మభాయి, స్థానిక నేతలు బచ్చు వీరాంజనేయరెడ్డి, మార్తల వెంకారెడ్డి, వేమ వీరాంజనేయులు, జరపల బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

➤ వైఎస్సార్ సీపీ గెలుపుతోనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని సంతమాగులూరు వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కైపు మహేష్‌రెడ్డి భార్య సుష్మ అన్నారు. మండలంలోని మక్కెనవారిపాలెం బీసీ కాలనీలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

జగన్ చేసేదే చెప్తాడు.. చెప్పిందే చేస్తాడు



ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న రామనాథంబాబ

ఇంకొల్లు (చినగంజాం): వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పేది లేదని.. చేసేదే చెప్తాడు అని చెప్పిందే చేస్తాడు అని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రావి రామనాథంబాబు అన్నారు. మండలంలోని గంగవరం, తాటిపర్తి వారిపాలెం గ్రామాల్లో ఆయన గురువారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో స్థానికంగా నెలకొన్న పలు వర్గ సమస్యలను ఆయన నాయకులుతో కలిసి కూర్చొని మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఆయన రెండు గ్రామాల్లోను పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్నదని, తాను ఇచ్చిన మాటను నెరవేరుస్తాడనే నమ్మకం ప్రజలలో ఈ పాటికే ఉందన్నారు. ఆ విషయం గడచిన ఐదేళ్లలో రుజువైందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి యడం బాలాజీని శాసన సభ్యుడిగా, నందిగం సురేష్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం సుధాకర్, ఎంపీటీసీ మేకల రాజగోపాలరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ గాదె సుబ్బారెడ్డి, యద్దనపూడి హరిప్రసాద్, తంగా రామాంజనేయులు, కే వెంకటేశ్వర్లు, శ్యామల శ్రీనివాసరెడ్డి, రామదాసు యలమంద, బాజీ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలకు అండగా కరణం కుటుంబం



మాట్లాడుతున్న, గోరంట్ల సుధారాణి, కరణం గీత, శాంతిప్రియ

వేటపాలెం: చీరాల నియోజకవర్గంలో పేదలకు అండగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ ఎప్పుడు ఉంటాడని, వెంకటేష్ కి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి కుమార్తె గోరంట్ల సుధారాణి, శాంతి ప్రియ (లల్లెమ్మ) కోరారు. మండల పరిధిలోని కొత్తపేట పంచాయతీ పరిదిలోని కేఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ కంపెనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. కరణం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ చీరాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. చీరాల అభివృద్ధికి వెంకటేష్‌ని గెలిపించుకోవాలని కోరారు. ఫ్యాన్‌గుర్తుకు రెండు బటన్లు నొక్కాలని కోరారు. కార్యక్రమంలో ఏ కబీర్, శర్మ, హ్యాండ్లూమ్స్ యాజమాన్యం,కార్మికులు పాల్గొన్నారు.



హాజరైన సిబ్బంది, కార్మికులు